# ఈస్టరు రెండవ ఆదివారం

***అపొస్తలుల కార్యములు 2, 42-47; 1 పేతురు 1, 3-9; యోహాను 20, 19-31***

## ప్రారంభ పలుకులు

ఈరోజు మనం ఈస్టరు రెండవ ఆదివారాన్ని జరుపుకుంటున్నాం. దీనిని "దివ్య కరుణ్య ఆదివారం" అని కూడా అంటారు. ఈ రోజు దేవుని అపారమైన కరుణ సమస్త మానవాళిపై కుమ్మరించబడిన రోజు అని సంతోషంతో జ్ఞాపకం చేసుకుంటాం. కొన్ని దేశాలలో ఈ రోజు పిల్లలు మొదటిసారి ప్రభువును పవిత్ర కూదశలో స్వీకరించే "మొదటి దివ్య సత్ప్రసాదం" వేడుక కూడా జరుగుతుంది.

ఒక కథను మీతో పంచుకోవాలనుకుంటున్నాను: అనేక సంవత్సరాల క్రితం ఒక భయంకరమైన భూకంపం జరిగిన తరువాత, ఒక వార్తా ప్రతినిధి రక్షణ కార్మికుని అడిగాడు: కూలిపోయిన ఇళ్లలో ఎక్కువ ప్రాణాలను ఏమి రక్షించింది? ఆ రక్షకుడు యంత్రాలు, సాంకేతికత లేదా ప్రణాళిక గురించి మాట్లాడలేదు. అతను సులభంగా ఇలా అన్నాడు:

"ఎదుర్కొన్న భవనాలు అన్నీ  ఒకదానితో ఒకటి బిగించి కట్టినవే. అన్నీ కలిసివున్న చోట భవనం నిలబడింది. ప్రతి భాగం ఒంటరిగా ఉన్న చోట అది కూలిపోయింది."

ఈ దృశ్యం ఎన్నో సంవత్సరాలుగా నా మనసులో ఉంది. ఇది మనకు చెబుతోంది: ఐక్యత, అనుబంధం, పరస్పర సహాయం — ఇవే ఒక సమాజాన్ని బలంగా నిలబెడతాయి. ఒక భవనంలోని కలిసినప్పుడే అది నిలబడినట్లే, మన పరిషత్తు, మన కుటుంబాలు, మన సంఘం కూడా విశ్వాసం, ప్రేమ, కరుణలతో ఒకటిగా బంధించబడినప్పుడు మాత్రమే నిలబడతాయి.

అపొస్తలుల కార్యములలో మనం విన్నట్లుగా మొదటి క్రైస్తవులు "ఒక హృదయం, ఒక ఆత్మ" గా ఉన్నారు. వారు కలిసి ప్రార్థించారు. కలిసి అన్నం విరిచారు. తమ వద్ద ఉన్నదాన్ని పంచుకున్నారు. ఎవరికీ కొరతలేదు. ప్రభువు ప్రతి రోజూ వారి సంఖ్యను పెంచుతూ వచ్చాడు. ఈ రోజు మనం కూడా అదే ఐక్యత, వినయం, ప్రేమతో కూడిన

ఆత్మలో ఇక్కడ చేరుకున్నాం. దేవుని కరుణను మళ్లీ స్వీకరించేందుకు సిద్ధమవుతున్నాం.

ఈ పవిత్ర బలిని జరుపుకునే ముందు, దేవుని కరుణ మనకు ఎంత అవసరమో గుర్తుచేసుకొని మన హృదయాలను సిద్ధం చేసుకుందాం.

## ప్రసంగం

## పెద్దవిగా కట్టబడ్డ నగగరాలు: శాంతి మరియు గాయాలలో ఈస్టరు ఐక్యతను కనుగొనడం

అనేక సంవత్సరాల క్రితం ఒక భూకంపం తరువాత, ఒక రక్షణ కార్మికుడు ఇలా అన్నాడు: ".పెద్దవిగా  కట్టబడ్డ గరగరాలు ఉన్న భవనాలే నిలబడ్డాయి. అన్నీ కలిసివున్న చోట నిర్మాణం నిలిచింది. ప్రతి భాగం తనకోసమే నిలబడిన చోట అది కూలిపోయింది."

ఆ చిత్రం నన్ను ఎప్పటికీ వదల్లేదు: కలిసివున్నది నిలుస్తుంది.

ఈస్టరు తరువాత సంఘానికి ఇది గొప్ప దృశ్యం. అపొస్తలుల కార్యములు చెబుతున్నాయి: మొదటి క్రైస్తవులు "ఒక హృదయం, ఒక ఆత్మ" గా ఉన్నారు. వారు కలిసి ప్రార్థించారు.  తమ వద్ద ఉన్నదాన్ని పంచుకున్నారు. ఎవరికీ కొరతలేదు. ప్రభువు ప్రతి రోజూ వారి సంఖ్యను పెంచాడు.

ప్రభావం, డబ్బు, ప్రచారం ఏమీ లేని ఒక చిన్న, భయపడిన గుంపు ప్రపంచాన్ని ఎలా మార్చింది? అది వ్యూహం వల్ల కాదు. అది ప్రకటన వల్ల కాదు. అది కనిపించే ఐక్యత వల్ల. ప్రజలు ఏదో చూశారు. వారు సమాధానాన్ని చూశారు. ధనవంతులు మరియు పేదలు ఒకే మేజా వద్ద కూర్చోవడాన్ని చూశారు. క్షమించబడిన గాయాలను చూశారు. వివరణ చేయలేని ఆనందాన్ని చూశారు. అందువల్ల వారు ఆకర్షితులయ్యారు.

వారు ఒకే స్వరంలో ఉన్నారు. ఒకే రూపం కాదు. ఒకే విధంగా కాకపోయినా, ఒక సంగీత రాగంలా — వేర్వేరు స్వరాలు, ఒకే సౌందర్యం.

ఒక వాద్యగాన సమూహాన్ని ఊహించండి. వైలిన్ మాధుర్యాన్ని ఇస్తుంది. తూర్యాలు ధైర్యంగా మోగుతాయి. మృదంగం శబ్దం చేస్తుంది. కొన్నిసార్లు అసమతుల్యత ఉంటుంది. కానీ నిజమైన సింఫనీలో ఆ అసమతుల్యత కూడా గొప్ప సమరస్యంలో భాగమవుతుంది.

మన పరిషత్తు కూడా అలా ఉంటుంది. మనకు ఒకేలా ఉండటం అవసరం లేదు. మనకు సమరస్యం అవసరం.

ఒక గ్రామ పరిషత్తులో పెద్దలు-యువకులు, సంప్రదాయం-ఆధునికత, ఆర్థిక మండలి-గాయక బృందం మధ్య విభేదాలు ఉండేవి. ఒక వృద్ధ మహిళ ఇలా చెప్పింది: “మనకు మన ఇష్టమైన గీతాన్ని వాయించమని పిలుపు లేదు. మనందరం ఒకే గీతాన్ని వాయించమని పిలుపు ఉంది.” ఆ మాటలు అన్నీ మార్చేశాయి.

కానీ మొదటి శిష్యులు కూడా విఫలమయ్యారు.

శుక్రవారంనాడు వారు చెల్లాచెదురయ్యారు. పేతురు యేసును నిరాకరించాడు. మిగిలినవారు పారిపోయారు. వారు విశ్వాసం వాగ్దానం చేశారు, కానీ భయం బలంగా నిలిచింది.

ఈస్టరు సాయంత్రం వారు తలుపులు మూసుకున్నారు. అధికారులను మాత్రమే కాదు — తమనే తాము భయపడ్డారు. వారు ప్రేమలో విఫలమయ్యారు.

అప్పుడు యేసు వారి మధ్య నిలిచాడు.

వారికి అనిపించి ఉండవచ్చు — ఇప్పుడు గద్దింపు వస్తుంది. కానీ ఆయన ఒక మాట మాత్రమే అన్నాడు: “మీకు శాంతి కలుగును గాక.”

ఆయన తన చేతులు, ప్రక్కను చూపించాడు. గాయాలు అలాగే ఉన్నాయి. పునరుత్థానం అంటే బాధను పూర్తిగా తుడిచివేయడం కాదు. గాయాలు మార్పు చెందాయి — కానీ కనిపిస్తున్నాయి.

జపాన్‌లో “కిన్సుగి” అనే కళ ఉంది. పగిలిన పాత్రను బంగారు పూతతో మళ్లీ కలుపుతారు. పగుళ్లను దాచరు; బంగారంతో చూపిస్తారు. ఆ పాత్ర మరింత అందంగా మారుతుంది.

క్రీస్తులో కూడా అలాగే. మనలో కూడా అలాగే కావచ్చు.

శాంతి పలకాలి. మళ్లీ మళ్లీ పలకాలి. యేసు మూడు సార్లు “మీకు శాంతి కలుగును గాక” అన్నాడు. శాంతి ఒక భావం కాదు — అది వరం. అది ఒక బాధ్యత కూడా.

అప్పుడు తోమా అక్కడ లేడు.

మనం అతన్ని “అనుమానపు తోమా” అంటాము. కానీ అతను గాయపడినవాడై ఉండవచ్చు. అతను అన్నీ యేసుపై పెట్టాడు. యేసు మరణించినప్పుడు అతని లోకం పగిలిపోయింది. “నేను చూడకపోతే నమ్మను” అన్నాడు.

మనకు కూడా అలానే కాదా?

మన ప్రపంచం సాక్ష్యాన్ని కోరుతుంది. ఒక చిన్న పిల్లవాడు సముద్ర తీరంలో తన తాతతో నిలబడ్డాడు. తాత హరిజన్ వైపు చూపించి, “అక్కడ మరిన్ని దేశాలు ఉన్నాయి” అన్నాడు. పిల్లవాడు అన్నాడు, “నేను నీళ్లే చూస్తున్నాను.” తాత నవ్వి, “నీవు చూడకపోయినా అవి ఉన్నాయి” అన్నాడు.

తోమా నీళ్లకతీతంగా చూడాలని కోరుకున్నాడు.

అతని అతిపెద్ద తప్పు అనుమానం కాదు — అతని గైర్హాజరు. యేసు మొదట వచ్చినప్పుడు అతను అక్కడ లేడు. అగ్నిలో నుండి తీసిన బొగ్గు చల్లబడుతుంది. విశ్వాసం ఒంటరి ప్రదర్శన కాదు — అది సమూహ సంగీతం.

యేసు మళ్లీ వచ్చి తోమాకు చెప్పాడు: “నీ వేలు ఇక్కడ పెట్టు. నా చేతులను చూడు. నా ప్రక్కలో నీ చెయ్యి పెట్టు.”

ఆయన గాయాలకు భయపడడు — తనవైనా, మనవైనా.

మనలోని గాయాలను మనం దాచుకుంటాం — పాపభావం, కోపం, నిరాశ, అసూయ, దుఃఖం. కానీ దాచినది స్వస్థత పొందదు.

పేతురు కన్నీళ్లు కార్చిన తరువాత మాత్రమే “ప్రభువా, నేను నిన్ను ప్రేమిస్తున్నాను” అన్నాడు. జక్కయు తన తప్పును ఒప్పుకున్నప్పుడు రక్షణ అతని ఇంటికి వచ్చింది. తోమా

గాయాన్ని తాకినప్పుడు అతను గొప్ప ఒప్పుకోలు చేశాడు: “నా ప్రభువా, నా దేవుడా!”

అది ప్రత్యక్ష అనుభవ విశ్వాసం.

తోమాను “జంట” అని పిలుస్తారు. అతను మన జంట. మనలో కూడా ఈస్టరు ఆనందం, శుక్రవారం సిలువ రెండూ కలిసే ఉన్నాయి.

ఈస్టరు కాలంలో భార్యను కోల్పోయిన ఒక వ్యక్తి గురించి నాకు తెలుసు. సంఘం “అల్లెలూయా” పాడుతుండగా అతను ఖాళీగా అనిపించింది. అతని పొరుగింటి కిటికీలో ఒక దీపం వెలిగింది. ఆమె ఇలా చెప్పింది: “మీకు కొంచెం ఈస్టరు వెలుగు అవసరం అనిపించింది.” అతను అన్నాడు: “పునరుత్థానం అనిపించలేదు. కానీ నేను ఒంటరిగా లేనని తెలిసింది. అది సరిపోయింది.”

అదే సంఘం. శుక్రవారంలో ఉన్నవారికి మనం కిటికీలో దీపం వెలిగిస్తాం. మనం బిగిగా కట్టబడ్డ గరగరాల్లా కలిసివుంటాం. శాంతి పలుకుతాం. గాయాలను తాకడానికి ధైర్యం చూపుతాం.

అప్పుడు మూసివేసిన తలుపులు తెరుచుకుంటాయి. భయం తగ్గుతుంది. హృదయాల మధ్య వంతెనలు నిర్మించబడతాయి.

చివరిగా ఒక కథ.

ఒక ప్రసిద్ధ వైలిన్ వాదకుడిని ఒక వాద్యగాన సమూహ నాయకుడు అడిగాడు: “ఒక సమూహాన్ని గొప్పదిగా చేసేది ఏమిటి?” అతను సమాధానమిచ్చాడు: “ప్రతి సంగీతకారుడు తాను వాయించే దానికంటే ఎక్కువగా వినినప్పుడు.”

బహుశా అదే ఈస్టరు ఐక్యత రహస్యం.

మన మధ్య నిలబడి “మీకు శాంతి కలుగును గాక” అని చెప్పే క్రీస్తును వినడం.
భయపడకుండా ఒకరినొకరు గాయాలను వినడం.
మన అనుమానాలను వెలుగులోకి తీసుకురావడం.

భూకంపం తరువాత బిగిగా కట్టబడ్డ గరగరాల్లా మనం కలిసివుంటే, పునరుత్థితుడు మన భయాలలో శాంతిని ఊదితే, ఆయన గాయాలను తాకడానికి మనం ధైర్యం చేస్తే —

మన పరిషత్తు, మన కుటుంబాలు, మన జీవితం
నిలబడతాయి.

అప్పుడు మన గురించి కూడా మొదటి క్రైస్తవుల గురించి
అన్న మాట చెప్పబడుతుంది:
"వారు ఒకరినొకరు ఎంత ప్రేమిస్తున్నారో చూడండి."

మన విశ్వాస పోరాటాల లోతుల నుండి మనం కూడా తోమాతో
కలిసి ఇలా చెప్పగలుగుతాం:

**"నా ప్రభువా, నా దేవుడా!" ఆమేన్.**

- **Translated by: Rev. Fr. Francis Theetla, Parish Priest of Paidikaluva, Cuddapah.**